# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం 15 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4


## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే వారికి రంగు పడుద్ది

- సీనియర్ ఐపీఎస్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

హెూలీ పండుగ వేళ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లకు సీనియర్ ఐపీఎస్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే వారికి రంగు పడుద్దని తన ట్వీట్ ద్వారా హెచ్చరించారు. అలాగే యువతను సజ్జనార్ ప్రశ్నిస్తూ.. మీలో ఎంత మంది బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను గుర్తించారని.. వారిలో ఎంతమందిని బ్లాక్ చేశారని యూజర్లను తన ట్వీట్ లో ప్రశ్నించారు. అలాగే ఈ విషయాన్ని మీ స్నేహితులకు ట్యాగ్ చేయండి అంటూ సజ్జనార్ సూచించారు. ఎవరైనా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని యువతను కోరారు.

## సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ ఆందోళనలు




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. పార్టీవర్కింగ్ పై సిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు. కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ప్రభు త్వ దమనకాండకు వ్యతిరేకంగా నిన దించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజా స్వామికమంటూ ఆందోళనలు చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తు బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సీఎం రేవంత్ రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డారు. అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. హైదరాబాద్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, నల్లగొండ మాజీ ఎమ్మె ల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. అలాగే ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఇర్మోని రాజు ఆధ్వర్యంలో, మహే శ్వరంలోని ఆర్కేపురం డిజన్ అధ్య క్షుడు పెండ్యాల నగేశ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. గోదావరిఖనిలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వ ర్యంలో ఆందోళన చేశారు. నొప్పెండ్ చేసిమాజీమంత్రి జగదీశ్ రెడ్డి గొంతు నొక్కగలడు కానీ నాలుగు కోట్ల ప్రజల గొంతునొక్కలేదని జగిత్యాలలోమాజ్ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత హెచ్చ రించారు. సస్పెన్షన్ అప్రజాస్వామి కమంటూ మదిరలోని ముత్తారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట అలాగే రామకృష్ణా పూర్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి

# మండుతున్న ఎండలు

- తెలంగాణవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు...
- వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా ఎండలు




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల మేర అధికంగా రికార్డు అవుతున్నాయి. గతేడాది ఒక ట్రెండు జిల్లాల్లోనే 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదైతే, ఈ ఏడాది 18 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యా (యి. మామూలు స్థాయి కంటే 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపింది. రానున్న రెండురోజుల్లో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోద య్యేఅవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గడిచిన రెండ్రోజుల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో క్రమేణా వాతావరణం వేడి ఎక్కు తోందని తెలిపింది. ఫిబ్రవరి నెలనుండి సాధారణం కంటే ఒకట్రెండు డిగ్రీల అధికంగా ఉందని పేర్కొంది.

ఆదిలాబాద్, కుమురంభీం మంచిర్యాల జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలులు ప్రభావం అధికంగా ఉంటుందని.. వాతారణ శాఖ ఎల్లో, హెచ్చరికలను జారీ చేసింది. శనివారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశముందని వెల్లడించింది. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి, జనగామ. వరంగల్, ములుగు, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి నిర్మల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న ట్లు అంచనా వేసింది. కాగా... ఆగ్నేయ గాలుల ప్రభావంతో రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే హైదరాబాద్ నగరంతో పాటు చుట్టపక్కల జిల్లాలో కూడా 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపింది. ఈనెల 18 వరకు హైదరాబాద్ నగరానికి ఏల్లో అలర్ట్ జారీ చేశారు.

ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచే ఒంటిపూట బడులు

**తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒంటిపూట బడులు**

**ఏపీలో ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు**



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో మార్చి నెలలోనే సగటు కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా తెలుగు రాష్ట్రాల విద్యాశాఖలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రకటించాయి.

తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులను కొనసాగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో, విద్యాశాఖ విద్యార్థులకు నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రకటించింది. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని పేర్కొంది.

## హెూలీ వేడుకల్లో గంజాయి కలకలం

- హోలీ ముసుగులో గంజాయి అమ్మకాలు
- వంద కుల్ఫీ చాక్లెట్లు, 72 గంజా బర్ఫీ స్వీట్లు స్వాధీనం



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నగరంలో హెూలీ వేడుకల్లో గంజాయితో తయారు చేసిన కుల్ఫీ, ఐస్‌క్రీమ్ తోపాటు గంజాయి బాల్స్, చాక్లెట్స్ విక్రయిస్తున్న ముఠాను స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ మహా నగరంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు వారి వారి రీతుల్లో హెూలీ వేడుకను జరుపుకుంటున్నారు. కాగా, దూల్‌పేట్‌లోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ స్వీటులో, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి వినియోగిస్తూ సంబరాలు జరుపుకున్నారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. మత్తు పదార్థాలను తినే పదార్థాలలో కలిపి విక్రయిస్తున్నవారికి వ్యాపారం చేసుకునే అనుమతులు కూడా లేవని, వీరి ముఠాలో మరెంత మంది ఉన్నారనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. దర్యాప్తు కొనసాగుతోందని. మరింత సమాచారం త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. 100 కుల్ఫీ, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కుల్ఫీ, ఐస్ క్రీమ్ విక్రయించే సత్యనారాయణ సింగ్.. గంజాయితో వీటిని తయారు చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, గంజాయి బర్ఫీ, చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అభినందించారు. కాగా, మత్తు పదార్థాల వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో గంజాయి విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు అనిపిస్తే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్-3 ఫలితాలు విడుదల




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ గ్రూప్-3 ఫలితాలను శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జనరల్ ర్యాంకింగ్స్‌ను సైతం విడుదల చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో ఫలితాలను చైర్మన్ బుర్రా వెంకటేశం శుక్రవారం విడుదల చేశారు. గ్రూప్-3లో పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు వచ్చాయని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-3 మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చినట్లు తెలిపింది. మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా అభ్యర్థి ఉన్నట్లు చెప్పింది. మొదటి 50 ర్యాంకుల్లో నలుగురు మాత్రమే మహిళా అభ్యర్థులు ఉన్నారు. గ్రూప్-3 అభ్యర్థుల లాగిన్ ఐడీలతో లాగిన్సై.. ఓఎంఆర్‌షీట్లు షీట్లు చూసుకోవచ్చని చెప్పింది. 2,49,557 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్స్‌ని రిలీజ్ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ -3 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలకు 5,36,400 మంది దరఖాస్తు చేయగా, 2,69,483 (50.24శాతం) మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరవగా.. దాదాపు 49.76శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్- 1, గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్-3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

**కటాఫ్ 70..**

ఈసారి గ్రూప్-3 దాత పరీక్ష కటాఫ్ మార్కులు కొంచెం ఎక్కువగానే నమో దయ్యాయి. ప్రశ్నపత్రం కొంత క్లిష్టంగా ఉండలంతో మెరిట్ స్థాయిలో కటాఫ్ మార్కులు పెరిగినట్లు తెలుస్తోంది జనరల్ కేటగిరీ అభ్యర్థుల కోసం కటాఫ్ మార్కులు ఎక్కువగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ పీహెచ్ అభ్యర్థులకు తక్కువ కటాఫ్ మా ర్కులతో అవకాశం కల్పించారు. కటాఫ్ మార్కులకు సంబంధించిన వివరాలను టీజీపీఎస్సీ ఇంకా వెల్లడించలేదు. అయితే వచ్చిన ర్యాంకుల ఆధారంగా కటాఫుని రాదిస్తున్నారు. జనరల్ కేటగిరీలో ఈసారి 70 శాతం కటాప్ ఉంటుందని అంచనా. అదే విధంగా బీసీ- 65 శాతం, ఎస్సీ-60 శాతం, ఎస్టీ 58శాతం, పీహెచ్ -55శాతం కటాఫ్ ఉండనున్నదికాగా... గ్రూప్-3 పరీక్ష ద్వారా 1.365 పోస్టులన భర్తీ చేయనున్నారు. మొత్తం 107 శాఖల్లో వివిధ పోస్టులకు నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. ముఖ్యంగా ఫైనాన్స్ డిపా ర్టెంట్లో అత్యధిక పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

## బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డి రహస్య మంతనాలు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

త్వరలో ఊడిపోయే తన సీఎం పదవిని కాపాడుకో వదానికి బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరోపించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ బీజేపీ నేతలతో సీక్రెట్ మీటింగ్స్ పెట్టుకోవడం దగుల్బాజీ రాజకీయమని మండిపడ్డారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయా న్ని తెలంగాణ గడ్డపై ఎప్పుడూ చూడలేద ని వ్యాఖ్యానించారు. ఏదో గూరుపురాణి చేసి తెలంగాణను ఆగం చేయడానికే ఈ రని ఆరోపించారు. తమ పదవులు కాపా డుకోవడానికి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే నీచ చరిత్ర కాంగ్రెస్ నాయకు లకు ఉందన్నారు. కాంగ్రెస్ లో బీజేపీ కోవర్టులు ఉన్నారంటూ రంకెలు వేస్తు తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నాన్న రాహుల్ గాంధీ, తమ పార్టీ చీఫ్ మినిస్టర్.. బీజేపీతో చేసుకుంటున్న చీకటి ఒప్పందాలపై స్పందించే దమ్మున్నదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం రాహుల్‌గాంధీకి ఉన్నదా?

వివరాలు 2వ పేజీలో

## మూడేళ్లలో 'సీతారామ' బ్యారేజీ పూర్తి



- లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం : మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**బలగం టీవీ, ఖమ్మం బ్యూరో**

సీతారామ ప్రాజెక్టులో భాగంగా దుమ్ముగూ డెం వద్ద సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణాన్ని రానున్న మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నట్లు రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు.. సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, సత్తుపల్లి ట్రంక్ నిర్మాణం, భూసేకరణ, ఖర్చు, నాణ్యత, భవి ష్యత్ ప్రణాళికలు తదితర అంశాలపై మంత్రు బిద్దరూ శుక్రవారం సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై హైదరాబాద్ లో ప్రత్యేకంగా సమావే శమైన వీరు ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధిచి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వెంటనే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఉన్నతాధికార్లు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఈ బ్యారేజ్ నిర్మాణం పూర్తైతే 100, 600మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను గోదావరి జలాలతోసన్న శ్యామలం చేసే సీతారామ బెర్ట్ రానున్న రోజుల్లో కీలకం కానుందని పి ర్కొన్నారు భవిషతో కృష్ణా జలాలు రావడం కష్టమైతే, సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు స్థిరీకరణకు సీతారామ ప్రాజెక్ట్ జీవధారగా నిలుస్తుందన్నారు. జూలూరు పాడు, టన్నెల్, పూర్తయితే పాలేరు రిజర్వాయర్లకు గోదావరి నీళ్ళు వస్తాయని భవిష్యతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సీతారామ వద్ద ప్రదాయనిగా మారు తుందన్నారు. అనంతరం సత్తుపల్లి ట్రంక్ పనులను, నాలుగవ వంప్ హౌస్ నిర్మాణా న్ని కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలని సంబంధిత అధికార్లను ఆదేశించారు. భూసేక రణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను సూచించారు. పసుల నాణ్యత, ఖర్చు. నియంత్రణ సమయ పాలనపై అధికారులు కాంట్రాక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆధునిక సాంకేతిర పరిజ్ఞానంతో పసులను మరింత వేగవంతం చేయాలని, ప్రాజెక్ట్ పనుల్లో ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమాచాడు ఇవ్వాలని అధి కార్లను ఆదేశించారు

## తమిళనాడులో లిక్కర్ స్కామ్..!

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తమిళనాడులో వెయ్యి కోట్లకుపైగా కర్ స్కామ్ జరిగినట్లు చెబుతున్న ఘటన రాజకీ యవర్గాల్లో కలకలం రేపుతోంది. ఆ రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ లిమి టెడ్లో రూ. 1,000 కోట్లకుపైగా అవినీతి చోటుచేసుకుందని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారికంగా ప్రకటించడం విశేషం. అయితే డీలిమిటేషన్ పై యుద్ధం ప్రకటించిన తరుణంలో.. తమిళ రాజకీయంపూర్తిగా భాషా వివాదాలు, సెంటిమెంట్ చుట్టూ తిరుగుతు న్నవేళ ఇప్పుడు అవినీతి వ్యవహారం వెలుగు చూడటం సంచలనంగా మారింది. పైగా కేంద్రం తీసుకొస్తున్న నూతన డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలను కలుపుకుని మోడీ సర్కార్ పై కదం తొక్కాలని భావిస్తున్న తరుణంలో లిక్కర్ దందా తెరపైకి వచ్చింది.

తమిళనాడులో సీఎం స్టాలిన్ ప్రభుత్వం లిక్కర్ స్కామ్ ద్వారా రూ.1000 కోట్ల అవినీతికి పాల్పడినట్లు ఈడీ గుర్తించిందన్న కథనాలు సంచలనం రేపుతున్నాయి. ఒక్కో బాటిల్ పై రూ.10నుంచి 30రూపాయలు అదనంగా వసూలు చేశారని..ఖర్చులు, అమ్మకాల లెక్కలు పెంచి మోసాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి. లిక్కర్ స్కామ్ పై డీఎంకే సమాధానం చెప్పాలని తమిళనాడ బీజేపీ అధ్యక్షుడు అన్నామలై డిమాండ్ చేశారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని విమర్శించారు. త్వరలోనే ఈ కేసులో చాలమంది అరెస్టవుతారని అన్నామలై కీలక వ్యాఖ్యలు చేశారు.

తమిళనాడులో గత 20 సంవత్సరాలుగా మద్యం దుకాణాలు ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మద్యం షాపుల నిర్వహణ జరుగుతుంది. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (టాస్మాక్)లో రూ.1,000 కోట్లకు పైగా అవినీతి చోటుచేసుకుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని టాస్మాక్.. రాష్ట్రవ్యాప్తంగా 4,830 దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు సాగిస్తోంది. వీటిల్లో ప్రతిరోజూ సరాసరిన రూ.150 కోట్ల మేర వ్యాపారం జరుగుతోంది. టాస్మాక్ సంస్థ ఏడు కంపెనీల నుంచి బీర్లు, 11 కంపెనీల నుంచి మద్యం రకాలు కొనుగోలు చేస్తోంది. గత కొన్ని ఏళు గా టాస్మాక్ ఆధ్వర్యంలో జరిగే మద్యం క్రయ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నట్టు ఆరోపణలు వచ్చాయి. రాజకీయ నాయకులకు చెందిన డిస్టలరీస్ నుంచి షాపులకు మద్యం సరఫరా చేసి, వాటిని ప్రభుత్వ లెక్కల్లో చూపకుండా ఆ ఆదా యాన్ని డిస్టలరీస్ యజమానులు ప్రజాప్రతినిధులు అలాగే కొందరు అధికారులు కలిసి పంచుకుంటున్నట్టు అభియోగాలు ఉన్నాయి.

మద్యం సరఫరా చేస్తున్న డిస్టలరీస్ యజమానులుగా డీఎంకే మాజీ మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్న విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అనుమానంతో ఇటీవల డీఎంకే కీలక నేత విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ, చెన్నైలోని టాస్మాక్ ప్రధాన కార్యాలయం,

మిగితా 2వ పేజీలో

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. మళ్లీ నిరసనలా..?

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి వృతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ " చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ గారు అటువంటి స్పీకర్ గారిని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం గౌరవ స్పీకర్ గారు మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ గారిని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు ఇది

మిగితా 2వ పేజీలో

## ప్రముఖ నటుడు, నిర్మాత దేబ్ ముఖర్జీ కన్నుమూత

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



ప్రముఖ నటుడు, నిర్మాత దేబ్ ముఖర్జీ(83) దీర్ఘకాలిక అనారోగ్యంతో శుక్రవారం ముంబైలోని తన స్వగృహంలో కన్నుమూశారు. ఉత్తర ముంబై దుర్గ పూజల వెనుక ఆయన పెద్ద అండగా ఉంటుండేవారు. ఆయన అంత్యక్రియలు ముంబై శివారులోని పవన్ హన్స్ స్మశాన వాటికలో జరుగనున్నాయి. 1960 నుంచి 1970 మధ్య కాలంలో ఆయన అనేక హిందీ సినిమాలలో సపోర్టింగ్ పాత్రలు పోషించారు. వాటిలో తు హీ మేరి జిందగి, అభినేత్రి, దో ఆంఖే, బాతో బాతో మే, జో జీతా వహి సికందర్, కింగ్ అంకుల్, కమీనే వంటివి ఉన్నాయి. ఆయన 1983లో మిథున్ చక్రవర్తి సినిమా 'కరాటే' నిర్మించారు. సమర్థ ముఖర్జీ కుటుంబంలో దేబ్ ముఖర్జీ ప్రముఖులు.ఆయన నటీమణులు కాజోల్, రాణి ముఖర్జీకి అంకుల్, అశుతోష్ ముఖర్జీకి మామగారు. దేబ్ ముఖర్జీ తల్లి సతీదేవి ప్రముఖ నటులు అశోక్ కుమార్, అనూప్ కుమార్, కిశోర్ కుమార్‌లకు సోదరి. అంతేకాక ఆయన నటుడు జోయ్ ముఖర్జీ, నిర్మాత షోమూ ముఖర్జీకి సోదరుడు. ఆయన నటి కాజోల్ తల్లి అయిన నటి తనూజను వివాహమాడారు. ఆయన రెండో పెళ్లి కూడా చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు అయిన కాజోల్, రాణి ముఖర్జీ, జయా బచన్, ఆలియాభట్, రణ్‌బీర్ కపూర్, హృతిక్ రోషన్ తదితరులు ఆయనకు చివరి నివాళులు అర్పించారు.

# నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం జరగదు

- రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ బోర్డు సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయంగానీ, నష్టంగానీ జరుగదని రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ బోర్డు సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. డీలిమిటేషన్‌ను పక్కనబెట్టి ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీల అమలుపై అఖిల పక్షాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. పార్లమెంట్ డీలిమిటేషన్ బిల్లు తర్వాతనే మహిళా రిజర్వేషన్ బిల్లును పెడతామని స్పష్టం చేశారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు డీఎంకే యత్నిస్తున్నదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ పేరుతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలను డీఎంకే సంప్రదించిందన్నారు. డీఎంకే అఖిలపక్షానికి వెళ్తామని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రకటించాయని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న అఖిల పక్ష సమావేశాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తమిళనాడులో స్టాలిన్ సర్కారు అవినీతిలో, మద్యం కుంభకోణంలో కూరుకుపోయిందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఎదుగుదలను డీఎంకే, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. రేవంత్ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగిపోయారన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే స్టాలిన్, రేవంత్‌రెడ్డిలు విభజించు, పాలించు లక్ష్యంగా ముందుకు నడుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజ్యాంగం ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతోందన్నారు.

# పథకం ప్రకారమే సస్పెన్షన్ వేటు

- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి ఎవరు మాట్లాడినా సస్పెండ్ చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యూహమని, పథకం ప్రకారమే తనపై సస్పెన్షన్ వేటు వేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. సభలో కుట్రపూరితంగా బీఆర్ఎస్ సభ్యుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ వాళ్లకే సమయం ఇస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం, ప్రభుత్వ వైఫల్యాలపై తాను మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నేతలు గందరగోళం సృష్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గవర్నర్ ప్రసంగం గురించి కాంగ్రెస్ నుంచి ఒక్క సభ్యు డు కూడా మాట్లాడలేదని విమర్శించారు. తానెక్కడా స్పీకర్‌ను ఏకవచనంతో మాట్లాడలేదని, సభా సంప్రదాయాలకు వ్యతిరేకంగా వ్యవహరించలేదని తెలిపారు. స్పీకర్ సభ్యులందరినీ సమానంగా చూడాలని కోరానని, బీఆర్ఎస్ సభ్యులు ఎవరు కూడా సభను తప్పుదోవ పట్టించలేదని గుర్తుచేశారు. ఘటన తర్వాత తాము స్పీకర్‌ను కలిశామని, తప్పు జరిగినట్టు భావిస్తే గత సంప్రదాయాల ప్రకారం వ్యవహరించాలని కోరినట్టు తెలిపారు. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్ ప్రకారమే సభను వాయిదా వేశారని ఆరోపించారు. స్పీకర్‌ను తాను అగౌరవపర్చలేదని, ఒకవేళ తాను తప్పుగా మాట్లాడి ఉంటే కాంగ్రెస్ నేతలు వీడియో విడుదల చేసేవారని తెలిపారు. సస్పెన్షన్ తర్వాత కనీసం లెజిస్లేటివ్ పార్టీ కార్యాలయంలో కూడా తనను కూర్చోనివ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తన గొంతు ఎవరూ నొక్కలేరని తేల్చిచెప్పారు. సస్పెన్షన్ అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

# కేసీఆర్‌ను ఏమైనా చేయాలని కుట్ర చేస్తున్నారా?



- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్
- సీఎం రేవంత్‌రెడ్డిపై పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను ఏమైనా చేయాలని కుట్ర చేస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. అనుమానాస్పద ఘటనలు జరిగితేనే డెడ్ బాడీలు మార్చురీకి వెళ్తాయన్నారు. మరి మార్చురీకి వెళ్తాయని సీఎం రేవంత్‌రెడ్డి అనడం ఏంటని ప్రశ్నించారు. తప్పుడు వాగ్దానాలను ప్రశ్నించినందుకా మార్చురీకి పోయేది? అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినందుకా? అని నిలదీశారు. ఓ ఎమ్మెల్యే, సీఎం రేవంత్ రెడ్డి కలిసి కేసీఆర్‌ను హత్య చేయాలని కుట్ర చేస్తున్నారా అని ప్రశ్నించారు. మార్చురీ అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడే ఏకైక సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఇలాంటి భాషను పిల్లలు కూడా నేర్చుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై మాట్లాడిన భాషపై డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొన్నారని సాక్షాత్తు తోటి మంత్రి కోమటిరెడ్డినే అన్నారని గుర్తు చేశారు. 'నీ బ్లాక్ మెయిల్ ఏంటో మీ నాయకులకు తెలుసని' అన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లో ఖైరతాబాద్ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి సైతం ఫిర్యాదు చేశారు.

# బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డి రహస్య మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

అని నిలదీశారు. ఒకవైపు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు బయట ఫోజులు కొడుతూ, దొంగచాటుగా దోస్తీ చేయడమే కాంగ్రెస్ సంస్కృతా? అని ప్రశ్నించారు.

పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక సమీక్షా సమావేశమైనా నిర్వహించే సమయంలేని సీఎంకు, ఈ రహస్య భేటీలకు మాత్రం టైం దొరకడం క్షమించలేని ద్రోహం అని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ, ఈ చీకటి మీటింగ్‌లు ఏమిటని ప్రశ్నించారు. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం ఎట్టి పరిస్థితుల్లో సహించదని, కర్రు కాల్చి వాత పెడ్తదని హెచ్చరించారు.

సీఎం రేవంత్‌రెడ్డివి గాలి మాటలు.. గబ్బుకూతలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గల్లీలో హోదాను మరచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్‌లు అంటూ ఆయన రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. నీళ్లు లేక పంటలు ఎండి, పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతుంటే సాగునీటిపై సమీక్ష లేకుండా ఢిల్లీకి చకర్లు కొడుతున్నారని విమర్శించారు. 39సార్లు ఢిల్లీ పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప, సాధించిన పని, తెచ్చిన రూపాయి లేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ, రేవంత్ మధ్య సంబంధాలుంటే ఏంటి, ఊడితే ఏంటి? దానివల్ల తెలంగాణకు ఒరిగేదేమిటి? అని ప్రశ్నించారు.

# తమిళనాడులో లిక్కర్ స్కామ్..!

(మొదటి పేజీ తరువాయి)

మద్యం విక్రయించే సంస్థలు, టాస్మాక్ మాజీ అధికారుల ఇళ్లలో ఈ నెల 6న ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. మూడు రోజులు సాగిన ఈ తనిఖీల్లో పలు కీలక పత్రాలు, భారీగా నగదు లభ్యమైంది. ఇక్కడి నుంచి లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ మరింత లోతుగా విచారణ కొనసాగిస్తుండగా ఒక్కోటిగా అక్రమాలు వెలుగుచూస్తుండటంతో అధికార డీఎంకే చుట్టు ఉచ్చు బిగిస్తుంది. అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన ధరలతో పోల్చితే నేరుగా షాపులకు మద్యం పంపించినట్లు ఈడీ గుర్తించింది.

లిక్కర్ అమ్మకాలు, అధికారిక లెక్కల్లో చూపని విక్రయాలకు సంబంధించి రూ.వందల కోట్లు చేతులు మారినట్టు ప్రాథమికంగా ఈడీ గుర్తించింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అధికారికంగా విక్రయించడం కంటే ఎక్కువగా ఉండడంతో ఈ తరహా అక్రమాలు జరుగుతున్నట్టు ఈడీ ఒక అంచనాకు వచ్చింది. ఇటీవల మద్యం విక్రయాల ద్వారా వచ్చిన సొమ్ములో సుమారు రూ. 1000 కోట్లు లంచంగా డిస్టలరీస్ వ్యాపారులు ముట్ట చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఇంత మొత్తం ఎవరికీ చేరింది? ఇందులో ఎవరు కీలకంగా వ్యవహరించారు? అన్న అంశంపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. మద్యం అక్రమాలపై ఈడి మరింత లోతుగా విచారణ జరిపిన తర్వాత ఢిల్లీ తరహాలో ఇక్కడ కూడా అరెస్టులు తప్పవని రాజకీయంగా చర్చ సాగుతోంది.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. మళ్లీ నిరసనలా..?

(మొదటి పేజీ తరువాయి)

హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలి సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు ఇది ప్రజలు గమనించాలి సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి. ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలు లేదు సత్యదూరం అనాలి శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారు ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..? ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు మంచిది కాదు.. ఇవన్నీ గమనిస్తున్న టీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి వేసింది తప్పు అని.. సభలో స్పీకర్ తో అలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదన్నారు. సభకు కొన్ని సంప్ర దాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. ఇదేబీఆర్ఎస్.. గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేస్తే.. ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

# సినీ హీరో బాలకృష్ణ ఇంటి ముందుకారు భీభత్సం

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

కారు అదుపు తప్పి ఫుట్‌ఫాత్‌ను ఢీకొట్టిన సంఘటన జూబ్లీహిల్స్, రోడ్డు నంబర్ వన్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేగంగా దూసుకు వచ్చిన కారు జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగం, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలిసింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

# 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని, ఇవి ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూఎఫ్‌బీయూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును ఇవ్వాలని తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తోంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ.. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశ్ఈఅష్లు ఉండాలని కోరుకోవడం జరిగింది నశ్రీవష్ట్రశ్రీనఱ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ వెళ్తోందన్నారు. రైతులకు రుణమాఫీ,గృహ జ్యోతి కింద పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నాం, విద్యావిధానాలలో సమూలంగా మార్పులు తీసుకువస్తున్నాం. హైదరాబాదు ఫోర్త్ సిటీగా అవతరిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నట్లే తిరుమలలో తెలంగాణ భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలి. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారస్సు లేఖలను అనిమతించాలని కోరుతున్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఏపి సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించే విధంగా టిటిడి చైర్మన్, టిటిడి ఈఓ, టిటిడి అడిషనల్ ఈఓ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా అని అన్నారు.



# పద్మశాలి కార్మిక సంఘం ఎన్నికలు

- **అధ్యక్షులుగా దూస జనార్ధన్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పద్మశాలి కార్మిక సంఘం(పవర్ లూమ్స్ సంక్షేమ సంఘం), శుక్రవారం రోజున జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా దూస జనార్ధన్, ఉపాధ్యక్షునిగా శ్రీపతి దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి రవీందర్, కోశాధికారిగా తడక రామానుజం, ప్రచార కార్యదర్శిగా సిరిపురం ఉపేందర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీపతి జనార్ధన్, సలహాదారునుగా మ్యాన రమేష్, కార్యవర్గ సభ్యులుగా బిల్ల వెంకటస్వామి, దూస నర్సయ్య, భీమనాతిని శ్రీనివాస్, దేవసాని శ్రీనివాస్, మహేషుని రమేష్, సిరిపురం పవన్, దూస మల్లేశం ఎన్నుకోవడం జరిగింది.




# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి..

- **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు..

**బలగం టీవీ, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామాల్లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య శుక్రవారం ప్రజలు హెూలీ పండుగను జరుపుకొన్నారు. ఉదయం నుండి యువకులు తమ తోటి మిత్రులతో కలసి అనందంగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. యువకులు, చిన్న పెద్ద తేడా లేకుండా అనందంగా పండగ నిర్వహించుకున్నారు. యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.





## హెూలీ రంగుల కేళీ..

**ఆనందోత్సాహాల మధ్య ఘనంగా హెూలీ పండగ వేడుకలు**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం రోజున హెూలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని, ఆనందోత్సవాల మధ్య హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆయా ప్రాంతాల్లో యువకులు, పెద్దలు, చిన్నారులు కేరింతలు కొడుతూ, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఫలితాలు వర్గీకరణ అమలయింతవరకు ప్రవేశ పెట్టొద్దని నిరసన దీక్షలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టారు... దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదు అని ఎమ్మార్పీఎస్. ఎంఎస్పీ నాయకులు అన్నారు. ఎస్సీ షెడ్యూల్ కుల వక్రీకరణ చట్టబద్ధతకై ఎస్సీ లో ఉన్న 59 కులాలకు సమానవాట కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన రిలీ దీక్షలు 5వ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు దీక్షలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ మాల మాదిగ ఉప కులాలకు సమాన వాట కల్పించకపోతే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టుతుందని థామస్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు అవును ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్, మాదిగ ఎమ్మెస్ పి జిల్లా



అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు బడుగు లింగన్న, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు పావనపల్లి బాలయ్య, చిట్యాల మధు, సామల ప్రతాప్, మల్యాల శంకర్, ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు బోల్తా..

**20 మందికి పైగా గాయాలు**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడడంతో సుమారు 20 మందికి పైగా గాయాలయ్యాయి. పరిగి డిపోకు చెందిన ప్రైవేటు బస్సు(టీఎస్ 34 టీఎ 6868) శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో పరిగి నుంచి షాద్‌నగర్ బయలుదేరింది. పరిగి శివారు దాటిన తర్వాత బస్సు డ్రైవర్ టికెట్స్ కోసం రోడ్డు పక్కన నిలిపే ప్రయత్నం చేస్తుండగా ఇటీవల రోడ్డు నిర్మాణ సమయంలో వేసిన మట్టిలోకి బస్సు టైర్లు దిగడంతో బస్సు బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. శుక్రవారం సంతరోజు కావడంతో కూరగాయలు, ఇతర కొనుగోళ్లు, అమ్మకాల కోసం పరిగి వచ్చిన వారు తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 90 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో సుమారు 20 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌లో పరిగి ఆసుపత్రికి తరలించారు.

# 11.7 కోట్లు దాటనున్న నిర్వాసితుల సంఖ్య

**ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ వెల్లడి**

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రపంచవ్యాప్తంగా బలవంతంగా నిర్వాసితులైన వారి సంఖ్య 11.7కోట్లకు పైగా దాటుతుందని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ తెలిపింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కూడా వుందని హెచ్చరించింది. వచ్చే ఏడాది చివరి నాటికి కొత్తగా నిర్వాసితులు దాదాపు 67లక్షల మంది చేరతారని భావిస్తున్నట్లు శరణార్ధ మండలి శుక్రవారం తెలిపింది. ఇవేమీ కేవలం గణాంకాలుగా చూడరాదని, తమ వెంట ఏమీ తీసుకెళ్ళలేని రీతిలో బలవంతంగా ఇళ్ళ నుండి పారిపోయిన కుటుంబాల సంఖ్య ఇదని, వీరు ఆహారం, నీరు, గూడు కోసం వెతుక్కుంటూ వుంటారని డానిష్ శరణార్ధ మండలి సెక్రటరీ జనరల్ చార్లెట్ స్లానెట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా 27 దేశాల్లో ఈ పరిస్థితి నెలకొందని, అంతర్జాతీయ నిర్వాసితుల్లో మూడో వంతు మంది ఈ దేశాల్లోనే వున్నారని చెప్పారు. భద్రత, రాజకీయాలు, ఆర్థిక పరిస్థితులు వంటి దాదాపు వందకు పైగా అంశాలను ప్రామాణికాలుగా తీసుకుని నిర్వాసితుల ధోరణులను విశ్లేషించారు. ఇందుకు గానూ ఎఐతో రూపొందించిన నమూనాను ఉపయోగించారు.

కొత్తగా నిర్వాసితులైన వారిలో దాదాపు మూడోవంతు మంది సూడాన్ నుండే వుంటారు. రెండేళ్ళనుండి సాగుతున్న యుద్ధంతో సూడాన్‌లో ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్నమైన శరణార్థుల సంక్షోభం నెలకొంది.

# వడ్డీ రేట్లు తగ్గొచ్చు

- **ఎస్‌బిఐ రీసెర్చ్**

**బలగం టీవీ, ముంబయి**

ఆర్‌బిఐ తదుపరి ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో వడ్డీ రేట్లను తగ్గించొచ్చని ఎస్‌బిఐ రీసెర్చ్ ఎకోరాప్ తాజా రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజరు మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్ ఫిబ్రవరి సమీక్షలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్‌బిఐ రిసెర్చ్ అంచనా వేసింది.

# ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో హెచ్‌డీఎఫ్‌సి ఎంఎఫ్ వాటా పెంపు

**బలగం టీవీ, ముంబయి**

ఇండస్ ఇండ్ బ్యాంక్ స్టాక్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ మరోవైపు హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్ సంస్థ ఆ స్టాక్‌లో వాటాలను పెంచుకుంది. 2025 మార్చి 11న మార్కెట్ ముగిసే సమయానికి ఇండస్ ఇండ్ బ్యాంక్‌లో హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్ పథకాల మొత్తం హెూల్డింగ్‌లు 5.02 శాతంగా ఉన్నాయని బ్యాంకు పేర్కొంది. మార్చి 11కు ముందు ఈ వాటా 4.82 శాతంగా ఉంది. ఇది 3,75,29,368 షేర్లకు సమానం.

# ఐపీఎల్ కోసం హెయిర్ స్టైల్ మార్చిన కోహ్లి..

**బలగం టీవి, హైదరాబాద్**



ఐపీఎల్ 2025 సందర్భంగా విరాట్ కోహ్లి తన లుక్‌లో మార్పులు చేశారు. కొత్త హెయిర్ స్టైల్‌తో అభిమానులను అలరించడానికి సిద్ధమయ్యారు. కోహ్లి కొత్త హెయిర్ స్టైల్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆర్‌సీబీ ఆటగాడు కోహ్లి ఆటతో పాటు వ్యక్తిగత లుక్‌పై కూడా దృష్టి సారించారు. అందుకే.. తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చారు. కొత్త హెయిర్ కట్ చేయించుకున్నారు. ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ హలిమ్ హకిమ్ కోహ్లికి హెయిర్ కట్ చేశారు. ఈ హెయిర్ కట్‌లో కోహ్లి చాలా హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను హలిమ్ హకిమ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు.ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారాయి. కోహ్లి కొత్త లుక్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. కింగ్ కోహ్లి అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# ఐపీఎల్‌లో హర్దిక్ పాండ్యాపై బ్యాన్..!

**బలగం టీవి, హైదరాబాద్**



ఐపీఎల్‌లో ఈ నెల 22న మొదలవనున్నది. కోల్‌కతా నైట్‌రైడర్స్–రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్ మార్చి 23న తొలి మ్యాచ్‌ను చెన్నైలోని చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్‌కింగ్స్‌తో మ్యాచ్ ఆడనున్నది. మ్యాచ్‌కు ముందే ముంబయికి షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌కు కెప్టెన్‌కు హార్దిక్ పాండ్యా దూరం కానున్నాడు. మ్యాచ్ నిషేధం కారణంగా తొలి మ్యాచ్‌కు దూరమవనున్నాడు.

హార్దిక్ పాండ్యా గత సీజన్‌లోనే ముంబయి కెప్టెన్‌గా చేశాడు. అతని కెప్టెన్సీలో ముంబయి జట్టు చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. అంతే కాకుండా పాండ్యా కెప్టెన్సీలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌కు మూడోసారి స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ పాలకవర్గం జరిమానా విధించింది. నిబంధనల ప్రకారం.. మూడుసార్లు స్లో ఓవర్ గురవడంతో కెప్టెన్‌కు రూ.30లక్షల జరిమానాతో పాటు మ్యాచ్ నిషేధం విధిస్తారు. గ్రూప్ దశలోనే ముంబయి ఇండియన్స్ స్లో ఓవర్ రేట్‌కు గురైంది. ఆ జట్టు ప్లేఆఫ్‌లోకి ప్రవేశించకపోవడంతో హార్దిక్ పాండ్యాపై నిషేధం సాధ్యం కాలేదు. ఈ క్రమంలో ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి మ్యాచ్‌లోనే నిషేధాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దాంతో చెన్నైతో జరిగే మ్యాచ్‌కు పాండ్యా దూరం ఉండాల్సి రానున్నది. ఇక పాండ్యాపై నిషేధం నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది.



# సచిన్ హెూలీ సెలబ్రేషన్స్

**బలగం టీవి, హైదరాబాద్**

దిగ్గజ క్రికెటర సచిన్ టెండూల్కర్ రంగులతో సరదాగా, సందడిగా గడిపారు. తోటీ క్రికెటర్లతో కలిసి ఫుల్ గా హెూలీని ఎంజాయ్ చేశారు. చిన్న పిల్లోడిగా మారి తన స్నేహితలతో కలిసి రంగులు పూసుకుంటూ ఎంతో ఉత్సాహంగా గడిపారు సచిన్ టెండూల్కర్. ఇతర క్రికెటర్ల ఇంటికి వెళ్లి మరీ, వారిపై రంగులు చల్లి హెూలీ సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ వీడియోల్లో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, అంబటి రాయుడు, యూసఫ్ పఠాన్ సహా ఇతర క్రికెటర్లతో కలిసి సచిన్ హెూలీ ఆడినట్లు కనిపిస్తోంది.

# కోర్టులో కన్నడ నటి రన్యా రావుకు చుక్కెదురు

**బలగం టీవి, హైదరాబాద్**

బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ప్రముఖ కన్నడ నటి రన్యా రావుకు ఎకనమిక్ అఫెన్సెస్ కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసులో రెండో నిందితుడు తరుణ్ కూడా బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు విచారించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు చేసిన విచారణలో రన్యా రావు పలు ఆసక్తికర విషయాలు వెల్లడించినట్లుగా సమాచారం. తనకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయని, యూట్యూబ్ వీడియోలు చూసి స్మగ్లింగ్ చేయడం నేర్చుకున్నానని ఆమె చెప్పినట్లుగా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం..

**బలగం టీవి, హైదరాబాద్**



ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం దక్కింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినిమా పరిశ్రమకు చేస్తున్న సేవలకు గానూ .. వ్యక్తిగతంగా చేసిన దాతృత్వానికి.. ఆదర్శప్రాయమైన ఆయన కృషిని యూకే ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంగా పార్లమెంట్ లోని హౌస్ ఆఫ్ కామన్స్ లో చిరంజీవిని సత్కరించనుంది. ప్రజా సేవలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెగాస్టార్ చిరంజీవికి ఈ నెల 19న'జీవిత సాఫల్య పురస్కారం' ప్రధానం చేయనుంది. యూకే పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా హెూస్ట్‌గా, బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు. ఇప్పటికే ఎన్నో గొప్ప అవార్డులు అందుకున్న చిరంజీవి.. గతేడాది భారతదేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' అందుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు యూకే ప్రభుత్వం నుంచి అరుదైన ఘనత వహించడం విశేషం.

1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన చిరంజీవి.. అంతకంటే ముందు 'పునాదిరాళ్ళు' అనే చిత్రంలో నటించాడు. కానీ ఈ మూవీ లేట్ గా రిలీజ్ అయింది. కెరీర్ ప్రారంభంలో విలన్ క్యారెక్టర్స్ కూడా చేసిన చిరు.. హీరోగా పేరు తెచ్చుకోడానికి బాగా కష్టపడ్డాడు. అప్పటికే ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు లాంటి దిగ్గజాలు హీరోలుగా రాణిస్తుండగా.. చిరంజీవి తన యాక్టింగ్, డ్యాన్సుల్లో ప్రత్యేకత చూపించి తనకంటూ స్పెషల్ గుర్తింపు సంపాదించుకున్నాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ సుప్రీం హీరోగా, ఆ తర్వాత మెగాస్టార్ గా ఎదిగాడు.

# హరిహర వీరమల్లు విడుదల మళ్లీ వాయిదా

## మే 9న విడుదల చేయనున్నట్టు ప్రకటించిన మేకర్స్

**బలగం టీవి, హైదరాబాద్**

ఏపీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరిహర వీరమల్లు చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తుంది. తాజాగా మరోసారి వాయిదా పడింది.'హరి హర వీరమల్లు' చిత్రాన్ని తొలుత ఈ నెల 28న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్టు చెప్పారు. ఇప్పుడు మే 9వ తేదీన చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు హెూలీ సందర్భంగా అనౌన్స్ చేశారు.

కొత్త పోస్టర్ విడుదల చేసి రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. పోస్టర్‌లో పవన్, నిధి అగర్వాల్ ఇద్దరూ గుర్రపుస్వారీ చేస్తూ కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌తో టీమ్ ప్రేక్షకులకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రిలీజ్ డేట్ ప్రకటించింది. 17వ శతాబ్దం నేపథ్యంలో సాగే ఈ కథలో, పవన్‌కల్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్నారు.మొఘలుల కాలం నాటి చారిత్రక నేపథ్యంలో మూవీ తెరకెక్కుతోంది. ఇందులో పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాబీ డివోల్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తుండగా, దానికి




ఎ.ఎం.రత్నం సమర్పిస్తున్నారు.క్రిష్ జాగర్లమూడి కొంత ఈ సినిమాను డైరెక్ట్ చేశారు. కాని పలు కారణాల వలన ప్రాజెక్ట్ జ్యోతికృష్ణ చేతికి వెళ్లింది. ఇక ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి ఈ సినిమాకు సంగీతాన్ని అందింస్తున్నారు. భారీ అంచనాల నడుమ వస్తున్న ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది.

# జనసేన జన్మస్థలం తెలంగాణ.. కానీ కార్యస్థానం మాత్రం ఏపీ

- **ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్..**

**బలగం టీవి, హైదరాబాద్**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. పార్టీ ఆవిర్భావ సభలో చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. కాకినాడ జిల్లా పిఠాపురంలో జయకేతనం పేరుతో నిర్వహించిన 12వ ఆవిర్భావ సభలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్.. తన స్పీచ్ మొదట్లోనే తెలంగాణ గురించి ఎక్కువగా మాట్లాడటం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హైలైట్‌గా మారాయి.

జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ అని.. కానీ కార్యస్థానం మాత్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తన స్పీచ్‌ను కొనసాగించారు. గతంలో తాను కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో ప్రాణాలతో బయటపడినట్లు వెల్లడించారు. అంతేకాకుండా గద్దర్ గురించి తనకు ఉన్న అభిమానాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్యుల గురించి గుర్తు చేసిన పవన్ కళ్యాణ్ దాశరథి సాహిత్యం చదివి తాను ప్రభావితం అయినట్లు తెలిపారు. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశామని ఈ సందర్భంగా



పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

ఇక దేశంలో ప్రస్తుతం జరుగుతున్న భాషా వివాదంపైనా పవన్ కళ్యాణ్ పరోక్షంగా స్పందించారు. బహు భాషలే భారతదేశానికి మంచిదని పేర్కొన్న జనసేనాని.. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని తెలిపారు. మతానికో న్యాయం అనేది కుదరదు.. అందరికీ ధర్మం ఒక్కటే."

**సనాతన ధర్మం మాకు నేర్పింది గౌరవం.. మతాల పేరుతో రాజకీయం వద్దు**

"ఇతర మతాలను గౌరవించాలని సనాతన ధర్మం మాకు నేర్పింది. కానీ సెక్యులరిజం అంటే ఏమిటో సరిగ్గా అర్థం చేసుకోవాలి. తప్పు ఎవరు చేసినా అది తప్పే.. దాన్ని మతాలతో కట్టిపడేయకూడదు" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "ఇది తొలి అడుగు మాత్రమే. భారతదేశం కోసం ప్రాణాలొద్దాల్సిన అవసరం వస్తే కూడా వెనుకాడను. నా ఉద్దేశం స్పష్టంగా ఉంటుంది, నా ఆలోచనలు ఎప్పుడూ స్పష్టతతోనే ఉంటాయి" అని చెప్పారు.

"మాట్లాడితే సంస్కృతాన్ని తిడతారు, దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారు అంటారు... అన్నీ దేశ భాషలే కదా! తమిళనాడులో హిందీ వద్దు, హిందీ వద్దు అంటుంటే నాకు మనసులో ఒకటే అనిపించింది. తమిళ సినిమాలను హిందీలోకి డబ్ చేయకండి. డబ్బులేమో హిందీ నుంచి కావాలి... ఉత్తరప్రదేశ్ నుంచి డబ్బులు కావాలి, బీహార్ నుంచి డబ్బులు కావాలి, ఛత్తీస్ గఢ్ నుంచి డబ్బులు కావాలి... పనిచేసేవాళ్లందరూ బీహార్ నుంచి కావాలి... కానీ మేం హిందీని ద్వేషిస్తాం అంటే ఇదెక్కడి న్యాయం? ఈ విధానం మారాలి. భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. మీరు ముస్లింలను చూసి నేర్చుకోండని హిందువులందరికీ చెబుతుంటాను... ఆలయాల్లో సంస్కృతంలో మంత్రాలు చదవకూడదని అంటుంటారు... మరి ముస్లింలు అలా ఎప్పుడైనా అంటుంటారా? ముస్లింలు ఎక్కడివారైనా కావొచ్చు... అరబిక్ లేదా ఉర్దూలో ప్రార్థిస్తారు. హిందూ ధర్మంలో సంస్కృతంలోనే మంత్రాలు ఉంటాయి... మరి అలాంటప్పుడు తమిళంలో మంత్రాలు చదవాలా, తెలుగులో మంత్రాలు చదవాలా?" అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.